# జమీన్ రైతు

సంపుటి 31 : సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు :: సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి : సంచిక 16


## హైదరాబాద్ లేఖ

*** మా విలేకరి ***

### ● సత్యనారాయణరాజుగారి మంత్రిత్వము-బసవరాజుగారి పత్రిక ప్రచారము
### ● మంత్రుల శాఖల పునర్విభజన-అర్హత, అభిరుచులనుబట్టి జరగలేదని అసంతృప్తి

మంత్రివర్గ విస్తరణ సమస్య మరో ఆరు మాసాలు వుండదని ముఖ్యమంత్రి ప్రకటించారు. కాని ఏదైనా మరొక అవాంతరం వస్తే తప్ప ఆరు మాసాల తరువాతకూడా కొత్త మంత్రులు రాకపోవచ్చును. అవాంతరం ఏదైనా వస్తే ఆశ్చర్యపడ వవసరం లేదు. ఒక మంత్రికి జయన్న డిక్రై సమీపిస్తున్నది. ఆయన తిరమా అనుత్రిలో ఉండవలసి వస్తున్నది. ప్రస్తుత మంత్రివర్గంలో ఏడుగురు ఆంధ్ర ప్రాంతంవారు, నలుగురు తెలంగాణా ప్రాంతంవారు ఉన్నారు. కళా వెంకట్రావుగారి స్థానంలో కానీ, గోపాలరెడ్డిగారి స్థానంలో కాని ఏ ఒకరిని తీసుకున్నా తెలంగాణామంచి కనీసం ఇద్దరిని, ఆంధ్ర-తెలంగాణా నాయకుల ఒప్పందం ప్రకారం, తీసుకోవలసి ఉంటుంది. ఆ ధరిలో ఎవరిని మంత్రిచేస్తే బాగుంటుంది అనే ప్రశ్నకు మంలధంగా సమాధానం లభించనిమాట నిజమే కాని తెలంగాణాకు సంబంధించినంతవరకు ఈ సమస్య జటిలమైనది. ఇక్కడ ఉన్న ఒకటి రెండు వర్గాలవారు తమ తమ ప్రతినిధులను మంత్రివర్గంలోకి పంపాలని తీవ్రంగా యత్నించారు. దురదృష్టవశాత్తు ఈ 'ప్రతినిధుల'లో సమర్థులు, అనుభవజ్ఞులు అయినవారు లేకపోవడం కూడా సంభవించింది. ఇలాంటి స్థితిలో ప్రస్తుతానికి మంత్రివర్గ విస్తరణ సమస్యనే ముఖ్యమంత్రి వాయిదా వేస్తే ఆశ్చర్య పడవలసిందేముంది? నిజానికి ముఖ్యమంత్రికి సన్నిహితంగా ఉన్నవారు ఇలాంటి అభిప్రాయాన్నే వ్యక్తం చేశారు. వారు సూచించినట్టుగా ప్రభుత్వశాఖల పునర్విభజనం మాత్రమే

—కొరవ 12 వ పేజీలో



## శ్రీ నార్ల విజయవాడలో స్వర్ణోత్సవం

పత్రికా రచయిత, కవి, నాటక కర్త, రాజ్యసభ సభ్యుడు శ్రీ నార్ల వెంకటేశ్వరరావుగారి 50 వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని, వారి అభిమానులు, విజయవాడలో 13 తేదీ స్వర్ణోత్సవాన్ని ఘనంగా జరిపి వారిని అపూర్వంగా సన్మానించారు.

ఒక రాష్ట్ర ప్రధాన న్యాయమూర్తి— శ్రీ పాకాల వెంకటరాజమన్నారు; ఒక రాష్ట్రముఖ్యమంత్రి— శ్రీ సంజీవరెడ్డి; కేంద్రమంత్రి డాక్టరు బెజవాడ గోపాలరెడ్డి; అఖిలభారత కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ సత్యనారాయణరాజు; రాష్ట్రమంత్రులు, నాయకులు, శాసనసభ్యులు, సినీనటుడు అక్కినేని నాగేశ్వరరావు ప్రభృతులు—అందరి అభినందనలను, ప్రశంసలను స్వయంగా పొందగలిగిన భాగ్యం శ్రీ నార్లకు కలిగింది. ఇది పాత్రికేయులందరికీ సంతోషదాయకమైన విషయం.

వక్తలందరూ పత్రికా రచనలో, సాహిత్య రంగంలో నార్లప్రతిభా విశేషాలను కొనియాడారు. బంగారు కలము, బంగారు పెన్నుతో సన్మానసంఘం వారు సత్కరించింది. మిత్రులు అభిమానుల బహూకరణలకు లెక్కలేదు.

తమకు జరిగిన యీ అపూర్వ సన్మానానికి

—కొరవ 12 వ పేజీలో

## 'విద్యాపోషక' శ్రీ బుచ్చినాయుడు
### నిడుబ్రోలు కళాశాల స్థాపకునికి ఘన సత్కారం



గుంటూరుజిల్లా నిడుబ్రోలు కళాశాల స్థాపకులు, వదాన్యులు శ్రీ పాములపాటి బుచ్చినాయుడు గారు 11 తేది, తెనాలిలో అఖండముగా సన్మానింపబడ్డారు. కవులు, పండితులు, విద్యాసంస్థలకు చెందినవారి పెద్దసభలో శ్రీ నాయుడుగారికి 'విద్యా పోషక' బిరుద ప్రదానం గావించబడింది.

సన్మాన సభకు శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారు అధ్యక్షత వహించారు. ఆచార్య రంగాగారు సభను ప్రారంభిస్తూ, తాను, నాయుడుగారు విదేశాలలో పర్యటిస్తున్నపుడు, విద్యాసంస్థల విషయం వారు ప్రత్యేకంగా విచారించేవారని, తత్ నిర్వాహకులతో సంప్రదింపులు సాగించేవారని, స్వదేశం తిరిగి రాగానే తాను కళాశాలను స్థాపించారని, యీ కళాశాల రైతాంగ విశ్వవిద్యాలయం కాగలదనే ఆకాంక్ష వెలిబుచ్చుతూ, యీ దానశీలుని సన్మానించిన ఆహ్వాన సంఘాన్ని అభినందించారు. బుచ్చినాయుడుగారి దాతృత్వం చరిత్రాత్మకమైనదని, వారి జీవితం ధన్యమైనదని, ధన్యవాదము లర్పించారు శ్రీ రామచంద్రారెడ్డి.

శ్రీ కొండవీటి వెంకటకవిగారు నాయుడుగారికి సన్మానపత్రం సమర్పించారు. శ్రీయుతులు ఏకా ఆంజనేయులు; గుర్రం వెంకటసుబ్బయ్య; శ్రీమతి ఊటుకూరు లక్ష్మీకాంతమ్మగారలు బుచ్చినాయుడుగారిని అభినందించారు. శ్రీమతి భారతీదేవి రంగాగారు బుచ్చినాయుడు దంపతులకు నూతనవస్త్రములను బహూకరించారు. ఆహ్వాన సంఘ పక్షంగా శ్రీ అవుల గోపాలకృష్ణమూర్తిగారు వందనములర్పించారు.


మా ఆవిడ చేసిన కాఫీ

అతిథులందరికి నచ్చింది

కాని, అది మా ఆవిడ గొప్పతనం కాదు,

ఆవిడ ఉపయోగించింది

టెలిగ్రాం : MY COFFEE




**మై కాఫీ పౌడర్**

పరిశుద్ధమైనవాసన, రుచి ఉంటే మనస్సుకు తృప్తి, ఉత్సాహం కలుగుతుంది. శాస్త్రీయముగా వేచి, పొడిచేయబడిన 'మై కాఫీ' గాలి - చెమ్మ తగలని పేకెట్లలో అన్ని మంచి దుకాణములలోనూ దొరుకును.

— మై కాఫీ కావాలని అడగండి —

ఏజన్సీ వలయువారు దిగువ అడ్రెస్సుకు వ్రాయండి.

**మై కాఫీ కంపెనీ,**

84, హైరోహామ్సురోడ్డు — మద్రాసు-7.

# జనవాణి

## యస్. యస్. యల్. సి. పరీక్షాపత్రములు

ఈ సంవత్సరం యస్. యస్. యల్. సి. పరీక్షలకు సంబంధించిన సాంఘిక శాస్త్రపు ప్రశ్నల పత్రిం బాలామందికి ఆశాభంగం కలిగించింది. ప్రశ్నలు అనిశ్చయంగాను, ప్రమాణమును, నియమాల నధిగమించి యుండినవి. భాషాంతరీకరణలో తప్పులున్నవి. ఉదా: "వ్యవసాయపు వస్తువులు". ప్రశ్నలన్నీ అసాధారణ పద్ధతిలో వుండినవి. శీతోష్ణస్థితి, కాలమానం వర్గాలను గురించి అడుగనేలేదు.

1. 1857 సంవత్సరపు విప్లవమును "సిపాయిల కలహం" అని పిలుచుట ఎంతవరకు తగివుంది. (2) రాష్ట్రపతి గవర్నరు పరిపాలనను తన ఆధీనములోనికి ఎప్పుడు తీసికొనును? అట్టి పరిస్థితులలో అతని అధికారములు ఎంతవరకు పరిమితం చేయబడినవి? (3) ఆంధ్రప్రదేశ్ భౌగోళికపు టాకారమును వివరించి, రాష్ట్రాభివృద్ధిపై దాని ప్రభావమును పేర్కొనుము. (4) మనదేశములో పట్టణములందు, గ్రామములందు నిరుద్యోగమును తగ్గించుటెట్లు? (5) వ్యవసాయపు వస్తువుల ధరలు పెరుగుటకు కారణములేవి? ఈ పెరుగుదలను అరికట్టుటకు కొన్ని ఉపయుక్తమైన పద్ధతులను పేర్కొనుము. (6) ఇండియా పటమునందు పెనుగొండ, నల్లమలై కొండలను, ఉత్తర ఎక్స్‌ప్రెస్ పోవు మార్గాన్ని చూపుము అన్న ప్రశ్నలు విద్యార్థులకు అసాధారణంగాను, అపూర్వమైనవిగాను కనుపించాయి. రెండవ భాగంలోకూడ కొన్ని ప్రశ్నలు కఠినంగా వుండినవి. బాగా చదువుకున్న విద్యార్థులుకూడ, పాఠ్యభాగ క్రమంలో లేని, అనిశ్చయమైన అనేక ప్రశ్నలకు జవాబులు వ్రాయజాలక వదలివేశారట.

విద్యార్థులు ఆందోళనా మనస్కులై వున్నారు. పరీక్షలేమో జరిగిపోయాయి. నూటికి 90 మందికి తక్కువమార్కులు రావడం తథ్యం కావున పరీక్షాఫలితాలను విశాల హృదయంతో మతింపు చేయడం, విద్యాశాఖాధికారుల కర్తవ్యమై వుంది.

గూడూరు. —వి. నాగలక్ష్మి

*

## వింజమూరు ఆస్పత్రి

వింజమూరు లోకల్ ఫండు ఆస్పత్రిలో గత $1\frac{1}{2}$ మాసములుగా కంపౌండరు లేనందున రోగులు బాధపడవలసి వస్తున్నది. వార్డు బాయ్‌యే కంపౌండరుగా వ్యవహరిస్తూ డ్రెస్సింగు, మందులివ్వడం రెండుపనులూ చూచుకోవలసి వస్తున్నందున, రోగులకు యిబ్బందిగా పరిణమించినది. కోవూరునుంచి వింజమూరుకు మార్చి కంపౌండర్ శ్రీ రహీమాన్ వచ్చేసూచనలు కనుపించుటలేదు. కాబట్టి జిల్లాబోర్డు అధికారులు తక్షణం మరొక కంపౌండరును వింజమూరుకు పంపించే ఏర్పాటు చేయకోరుతున్నాను.


—వై. జానకిరామరెడ్డి.

*

## సింగరాయకొండలో జనతా, మెయిళ్ళను ఆపవలెను

సింగరాయకొండ రైల్వేస్టేషనులో, యీ నెల 1 తేది నుండి జనతా ఎక్స్‌ప్రెస్‌ను ఆపుటను రద్దుచేసినారు. నెల్లూరు జిల్లాలోని కందుకూరు, కనిగిరి, దర్శి తాలూకాలకు సింగరాయకొండ ముఖద్వారము వంటిది. పై మూడుతాలూకాల ప్రజలు మద్రాసు విజయవాడ వగైరా దూరప్రాంతాలకు వెళ్లవలయునంటే, సింగరాయకొండ మీదుగానే వెళ్లవలయును. ప్రస్తుతము దూరప్రాంతాల కేగవలెనన్న వారు ఒంగోలుకుగాని లేదా కావలికిగాని వెళ్లవలసివుంది. నెల్లూరు, కావలికోర్టు వ్యవహారములకు వెళ్లుటకు, యీ ప్రాంతీయులకు ఉదయం జనతా ఎక్స్‌ప్రెస్ కాలమానము చాల అనుకూలంగా వుంది. దక్షిణ రైల్వేవారు యీ ప్రాంతప్రజల కష్టనష్టములను గుర్తించి, జనతా ఎక్స్‌ప్రెస్, మెయిల్ బండ్లను, సింగరాయకొండలో క్రమంగా ఆపునట్లు ఏర్పాటు చేయవలసినదిగా ప్రార్థిస్తున్నాను.

— సి. నరసింహారావు, బి. ఏ., బి. యల్.



ముదివర్తిలో రమ్యంగా నిర్మింపబడిన శ్రీ దేవిరెడ్డి రమణారెడ్డి వైద్యాలయ భవనం



కేంద్రమంత్రి డాక్టరు గోపాలరెడ్డిగారు భవన ప్రారంభోత్సవం జరుపుతున్నారు. ప్రక్కన వున్నవారు శ్రీ దేవిరెడ్డి కోదండరామరెడ్డిగారు



వైద్యాలయ భవనంలో దాత శ్రీ దేవిరెడ్డి రమణారెడ్డి చిత్రపటాన్ని కలెక్టరు శ్రీ శ్రీనివాసాచారిగారు ఆవిష్కరించారు

స్థాపితము : 1906. హెడ్డాఫీసు : ఉడిపి, ద. ఇండియా.

**ది కెనరా బ్యాంకింగ్ కార్పొరేషన్ లిమిటెడ్**

| | | |
|---|---|---|
| 31–12–1958 తేది నాటికి | మూలధనం | రూ. 14,40,000/- |
| | డిపాజిట్టులు | రూ. 7,19,34,549/- |
| | వ్యాపార పెట్టుబడి | రూ. 9,18,93,969/- |

మద్రాసు, ఆంధ్రప్రదేశ్, కేరళ, బొంబాయి, మైసూరు, పశ్చిమ బెంగాలు రాష్ట్రాలలో 53 బ్రాంచీలతో విరాజిల్లుతూ ఈ బ్యాంకు అన్ని రకాల బ్యాంకింగు వ్యాపారమును కొనసాగిస్తున్నది.

THE CANARA BANKING CORPORATION LIMITED, UDIPI (S. INDIA)

కాకర్ల కామాక్షయ్యగారి సక్షమాత విమోచన ఔషధం

మా "భువనేశ్వరి" గుళికలు (రిజిస్టర్డు) పక్షవాతం, పదరివాతం, వణుకు, తిమ్మిర్లను త్వరలో గ్యారంటీగా కుదుర్చును. మా ఫోటో ట్రేడ్ మార్కుగల కొనుగోలు మాత్రమే వాడుము. వ్యాధి వివరములు తెలుపుడు — యింతకు మించినది ప్రపంచములో లేదు.

ఒక వారమునకు ఔషధము రూ. 7/- లు. ప్యాకింగ్‌పోస్టేజి వేరు.

'ఆయుర్వేదకేసరి' - 'వైద్యవిశారద' 'కవిరాజ్' కాకర్ల వెంకటప్పయ్య

పక్షవాత స్పెషలిస్టు (రిజిస్టర్డు) ఆయుర్వేద ప్రాక్టీషనరు - 222, కాకర్లవారివీధి. నెల్లూరు.

